యూనిట్ 4

# 14. ఏవేవి ఎక్కడెక్కడ?

బిందు మూడో తరగతి చదువుతున్నది. బిందుతోపాటు రాజు, రమ, సతీశ్ ఇలా చాలామంది పిల్లలున్నారు. వాళ్లందరూ వరసలో బెంచీలమీద కూర్చున్నారు. వాళ్ల తరగతిగదిని చూద్దామా!





- ముందువరసలో కూర్చున్నవాళ్లెవరు?
- వెనుకవరసలో కూర్చున్నవాళ్లెవరు?
- మధ్యవరసలో ఎవరెవరు ఉన్నారు?
- కింది పట్టికలోని పేర్లను చదవండి. వీరికి ముందు, వెనక, కుడి, ఎడమ పక్కన ఎవరెవరు ఉన్నారో పట్టికలో రాయండి.


| విద్యార్థి పేరు | ముందు | వెనుక | కుడి | ఎడమ |
|---|---|---|---|---|
| బిందు | | | | |
| మేరి | | | | |
| ఇస్మాయిల్ | | | | |
| రహీం | | | | |



బిందువాళ్ళ తరగతిగది చూశారు కదా! ఎవరెవరు ఎక్కడ కూర్చున్నారో మీ మిత్రులతో చర్చించండి. కింది చిత్రంలో రాయండి.



© SCERT not to be republished






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



బిందువాళ్ల తరగతిగది ఎలా ఉందో, ఎవరెవరు ఎక్కడెక్కడ కూర్చున్నారో రాశారు కదా! మరి మీ తరగతిగదిలో ఎంతమంది ఉన్నారు? ఎవరెవరు ఎక్కడ కూర్చుంటారో చూపగలరా? కింది చదరాన్ని మీ తరగతి గది అనుకోండి. బిందువాళ్ల తరగతి గదిలాగా మీ తరగతిగదిలో





- నల్లబల్ల ఎక్కడ ఉంది?
- కుర్చీ ఎక్కడ ఉంది?
- టేబుల్ ఎక్కడ ఉంది?
- ముందువరసలో ఎవరెవరు కూర్చుంటారు? వారి పేర్లు రాయండి.
- మిగతా వరసల్లో ఎవరెవరు కూర్చుంటారో వాళ్ల పేర్లు రాయండి.


మీ తరగతిగదిలో ఎవరెవరు ఎక్కడ కూర్చుంటారో పటంలో చూశారు కదా! బిందువాళ్ల బడిని చూద్దామా?



© SCERT
republished



బిందువాళ్ల బడిని ఇలా కూడా గీయవచ్చు తెలుసా? ఆ బడి పటం చూడండి.



©SCERT not to be republished



బిందువాళ్ల బడిలో కింద ఏడు గదులు, పైన కూడా ఏడు గదులు ఉన్నాయి. అలాగే ఖాళీస్థలంలో ఎనిమిది కొబ్బరిచెట్లు ఉన్నాయి. ఆ బడిబొమ్మను పైన చూపిన విధంగా గుర్తులతో గీయవచ్చు. మరి మీ బడిలో ఎన్ని గదులు ఉన్నాయి? ఖాళీస్థలంలో ఏయే చెట్లు ఉన్నాయి? ఎన్ని ఉన్నాయి?


మీరు మీ బడి పటాన్ని కూడా పైన చూపిన విధంగా తెల్లకాగితం మీద గీయండి.

మీరు గీయడానికి ముందు చెట్లకోసం ఒక గుర్తును ఏర్పరుచుకోవాలి.

గదులకు తలుపులు ఎక్కడ ఉన్నాయో చూసి పైన చూపిన విధంగా గీయాలి.

బడికి ప్రహరీగోడ, బడిగేటు, జెండాగద్దె వంటివి ఎక్కడ ఉన్నాయో చూసి బొమ్మలో గుర్తులతో చూపాలి.

బిందూ రోజూ బడికి నడిచి వస్తుంది. బిందువాళ్ళ ఊరిలో ఏమేమి ఉన్నాయో తెలుసా? అలాగే బిందు ఇంటినుంచి బడికి వచ్చేటప్పుడు దారిలో ఏమేమి వస్తాయి? కింది చిత్రం చూడండి. మీ మిత్రులతో కలిసి చర్చించండి.




© NCERT not to be republished

- బడికి ఎవరి ఇల్లు దగ్గరగా ఉంది? బిందుదా? రేఖదా?
- బిందు పార్కుమీదుగా పాఠశాలకు వెళ్లే దారిలో ఏమేమి ఉన్నాయి?
- బిందు బడికి ఏ ఏ మార్గాలలో వెళ్ళవచ్చో గీతలు గీసి చూపండి.

ఒక ప్రాంతంలో ఉండే ఇళ్లు, పాఠశాల, ఆస్పత్రి, తోట, బోరుబావి మొదలయిన వాటిని ఉన్నవి ఉన్నట్లుగా చిత్రంలో చూపడం వీలుపడదు. ఇలాంటి వాటిని గుర్తులతో సూచిస్తారు.



కింది గుర్తులను ఉపయోగించండి. బిందువాళ్ళ ఊరి పటంలో ఏవేవి ఎక్కడ ఉన్నాయో గుర్తులతో చూపండి.




© SCERT not to be republished

బిందువాళ్ల ఊరిపటం చూశారు కదా! దీంట్లో గుర్తులుపెట్టి చూపారు. మరి మీ ఊరు / వాడ నుంచి మీ బడికి వచ్చే దారిని గీయగలరా? ఇందుకోసం కింది విధంగా చేయండి.

- మొదట మీ బడిని మధ్యలో గుర్తించండి. దానికి గుర్తు S పెట్టండి.
- మీ బడినుంచి మీ ఇల్లు ఎక్కడ ఉందో గుర్తించండి. దానికి గుర్తు పెట్టండి.
- అలాగే మీ మిత్రుల ఇళ్లు కూడా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటికి కూడా గుర్తులు పెట్టండి.
- ఇపుడు మీ ఇంటి నుండి మీ బడికి రోడ్డు / దారిని గీయండి.
- అలాగే మీ మిత్రుల ఇళ్లనుంచి కూడా బడికి రోడ్డును గీయండి.

◆ ఇప్పుడు మీ ఇంటినుంచి బడికి వచ్చే తోవలో రోడ్డుకు ఎడమవైపు, కుడివైపు ఏమేమి ఉన్నాయో చూడండి. ఒకవేళ చెట్టు ఉంటే 🌳 గుర్తు పెట్టండి. గుడి ఉంటే గుర్తు పెట్టండి. మసీదు ఉంటే గుర్తు పెట్టండి. చర్చి ఉంటే గుర్తు పెట్టాలి. పోస్టాఫీసు ఉంటే PO గుర్తు పెట్టండి. హాస్పిటల్ ఉంటే D గుర్తు పెట్టాలి. పార్కు ఉంటే ఉంచండి.

మీ బడినుంచి మీ ఇళ్లకు వెళ్లే దారిని పటంలో చూశారు కదా! ఇలా మీ గ్రామపటాన్ని గీయవచ్చు. అలాగే మీ ఊరు గురించైనా, ఏ ప్రాంతం గురించైనా గుర్తులు ఉపయోగించి పటాలు గీయవచ్చు.

## కీలక పదాలు


1. పటం  2. ప్రాంతం  3. గుర్తులు
4. ముందూ వెనకా  5. మార్గం

## మనం నేర్చుకున్నవి

★ తరగతి గది, బడి, వీధి, గ్రామం ... ఇలా అన్ని పటాలూ గీయవచ్చు
★ పటంలో పాఠశాల, ఆసుపత్రి, పార్కు వంటివాటిని గుర్తులతో సూచిస్తారు.
★ ఒక చోటునుంచి మరొక చోటికి వెళ్లడానికి గుర్తులు ఉపయోగపడతాయి.

© SCERT not to be republished

## ఇవి చేయండి



### విషయావగాహన

1. మీ ఇంటినుంచి పాఠశాలకు వెళుతూంటే ఏవి ఏవైపున ఉన్నాయి?

కుడివైపున .................................

ఎడమవైపున .................................


2. మీ ఇంటికి ఏ వైపున ఎవరి ఇల్లు ఉన్నదో చెప్పండి.

| కుడివైపు | ఎడమవైపు | ముందు | వెనక |
|---|---|---|---|
| | | | |





## పటనైపుణ్యాలు




1. పటం చూడండి.

   - గుర్తులు ఆధారంగా రాముువాళ్ల ఊరిలో ఏమేమి ఉన్నాయో చెప్పండి.
   - రాము ఇంటినుండి హాస్పిటల్‌కు వెళ్లే దారిని గీయండి.
   - రాము ఇంటినుంచి బడికి వెళ్లే దారులను చూపండి.

3. మీ ఇంటినుంచి పాఠశాలకు వెళ్లేదారిని చూపే పటం గీయండి.



## సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పని

1. మీ గ్రామంలో / వాడలో ఏమేమి ఉన్నాయో వివరాలు సేకరించండి. (పోస్టాఫీసు, బడి, గుడి, బ్యాంకు, చౌకధరల దుకాణం, వైద్యశాల మొదలయినవి). ఒక్కొక్క దానికి ఒక గుర్తును కేటాయించుకోండి. మీ గ్రామంలోని వీధులను, రోడ్లను గీయండి. గ్రామంలో ఏవేవి ఎక్కడ ఉన్నాయో గుర్తులతో పటంలో చూపండి. గ్రామపటం తయారుచేయండి.




## ప్రశ్నించడం


1. బిందువాళ్ల మిత్రులంతా ఊరిపటం గీయాలని అనుకున్నారు. ఇందుకోసం వాళ్లందరూ వాళ్ల టీచర్ దగ్గరికి వెళ్లారు. టీచర్‌ను రకరకాల ప్రశ్నలు అడిగారు. అలాగే మీరు కూడా మీ ఊరు / వాడ పటం గీయడానికి టీచర్‌ని ఏయే ప్రశ్నలు అడుగుతారు? వాటిని రాయండి.



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | నేను పటాన్ని చదవగలను. | ఔను / కాదు |
| 2. | పటంలో సూచించే గుర్తులను అర్థం చేసుకోగలను. | ఔను / కాదు |
| 3. | ఇంటినుంచి బడికి దారిని గీయగలను. | ఔను / కాదు |
| 4. | తరగతి, బడి పటాలు గీయగలను. | ఔను / కాదు |
| 5. | గ్రామపటం గీయడానికి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |




© SCERT not to be republished